## 3 లక్షలు దాటిన నియోజకవర్గ ఓటర్లు



వివిధ పార్టీల నాయకులతో సమావేశమైన ఏఈఆర్ఓ యాదయ్య

ముషీరాబాద్, నవంబర్ 14 : ముషీరాబాద్ శాసనసభ నియోజకవర్గం ఓటర్ల తుది జాబితాను జీహెచ్ఎంసీ సర్కిల్-15 ఎన్నికల విభాగం అధికారులు విడుదల చేశారు. ఇటీవల చేపట్టిన కొత్త ఓటరు నమోదు కార్యక్రమం అనంతరం తుది జాబితాను రూపొందించిన అధికారులు మొత్తం 3,01,788 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. మంగళవారం ఎన్నికల కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశమైన అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఏఈఆర్ఓలు తిప్పర్తి యాదయ్య, కనకలక్ష్మి తుది ఓటర్లు, పోలింగ్ కేంద్రాల మార్పులు, ఏర్పాట్ల తీరును వివరించారు. మొత్తం 3,01,788 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1,55,168, మహిళలు 1,46,607, ఇతరులు 13 మంది ఉన్నట్లు వెల్లడించిన అధికారులు ఓటర్ల సంఖ్య పెరగడంతో అదనంగా మరో 15 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సీనియర్ సిటిజన్స్ 6,780 మంది, 18 నుండి 20 యేళ్ల లోపు ఓటర్లు 4,568 మంది, దివ్యాంగులు 1,659 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్న 274కు బదులుగా 289 పోలింగ్ బూత్‌లను 105 భవనాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటుపై అన్ని రాజకీయ పార్టీలు సమ్మతిని తెలిపారు. అదేవిధంగా ఓటర్ల సంఖ్యనుబట్టి అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌ల వివరాలను వెల్లడించారు. కొత్తగా 62ఎ, 65ఎ, 74,ఎ 76ఎ, 98ఎ, 105ఎ, 109ఎ. 121ఎ, 129ఎ, 140ఎ, 148ఎ, 149ఎ, 150ఎ, 156ఎ, 245ఎ పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మాధవ్, ఎర్రం శ్రీనివాస్ గుప్త(బీఆర్ఎస్), వాజిద్ హుస్సేన్(కాంగ్రెస్), రమేశ్‌రామ్ (బీజేపీ) పాల్గొన్నారు.

**BEFORE THE ADMINISTRATOR GENERAL OF TELANGANA, HIGH COURT BUILDINGS, AT: HYDERABAD**
**C.A.No. 38 OF 2023**

Between:
**V.A.Ravinder Rao** and Others ... Applicants
**AND**
**1. The Joint Commissioner of Labour & Estate Officer (SIHS),** Hyderabad (Twin Cities), T. Anjaiah Karmika Bhavan, RTC 'X' Roads, Hyderabad..
**2. ALL CONCERNED** ...Respondents

**NOTICE**

The above named Applicants have filed the above C.A. for grant of Succession Certificate / Letter of Administration U/s. 29 of the Administrator General Act, 1963 to register the SRT Quarter No. 57, Chikkadpally, Hyderabad standing in the name of the deceased **Late V. Anantha Rao** to be effected by the Respondents. The said C.A. stands posted on **15.12.2023** at 11.00 A.M. if anybody have got any objection for grant of the above relief in favour of the said Applicants they may file their objections before the undersigned on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.

**(By Order of the Administrator General Court)**
Sd/- **T. MANJULA,** Advocate,
Hyderabad. Cell: 99890 23640

**గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో రామన్నపేట్ వద్ద**
**O.S.No.53/2023లో**
**I.A.No. 44/2023**

**దిగువవారి మధ్య:**
సోలిపురం కొండల్ రెడ్డి ...వాది/పిటీషన్‌దారు
మరియు
సోలిపురం రాఘవ రెడ్డి ...ప్రతివాది నం.1/కక్షిదారు నం.1

**దిగువ వారికి:**
సోలిపురం రాఘవరెడ్డి, తండ్రి లేట్ రామ్ చంద్రారెడ్డి, R/o. 3-5-199/B/8, మొదటి అంతస్తు, హరివిహార్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర, సీ వరల్డ్ కేఫ్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029.

**ప్రకటన**

వాది/పిటీషన్‌దారు తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, తుర్కపల్లి గ్రామం వద్దగల ఎ. 1.35 గుంటల వ్యవసాయ భూమికి సంబంధించి మీపై టైటిల్ డిక్లరేషన్ మరియు శాశ్వత నిషేధ ఉత్తర్వు కొరకు O.S.No. 53/2023లో I.A.No. 44/2023 ఫైల్ చేసారని తెలియజేయడమైనది. గౌరవనీయ న్యాయస్థానం 01-12-2023న ఉ. 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరగుటకు విషయం పోస్ట్ చేసింది. లేనియెడల చట్టం ప్రకారం మీ గైర్హాజరులో విషయం నిర్ణయించబడుతుంది.

(గౌరవనీయ న్యాయస్థానం ఉత్తర్వు మేరకు)

**సం/- కె. రమణ రావు,** అడ్వకేట్
R/o. ఫ్లాట్ నం. 204, ఓం ఆనంద నిలయం, శిల్ప ఎన్‌క్లేవ్, చందానగర్, హైదరాబాద్-500050.
మొబైల్: 9749279487

## వ్యాయామంతో డయాబెటిస్‌ను నియంత్రించవచ్చు

కవాడిగూడ, నవంబర్ 14 : సమతుల ఆహారం, శారీరక శ్రమ, క్రమం తప్పకుండా వ్యాయామం ద్వారా డయాబెటిస్‌ను నియంత్రించవచ్చని ప్రొఫెసర్ డాక్టర్ అశ్వపక్ హసన్, డాక్టర్ సరస్వతి అన్నారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ముషీరాబాద్ కేర్ దవాఖాన ఆధ్వర్యంలో సైక్లోథాన్ ద్వారా చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా 'పేషెంట్ కేర్ కనెక్ట్' అనే కార్యక్రమాన్ని ముషీరాబాద్ కేర్ దవాఖాన సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జే సూర్యప్రకాశ్ జెండా ఊపి సైక్లోన్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. కేర్ దవాఖాన జనరల్ ఫిజిషియన్ డాక్టర్లు కే.ఎన్. నయీమొద్దీన్, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ సయ్యద్ అబ్దుల్ అలీం, డాక్టర్ శ్రీలత, ముషీరాబాద్ కేర్ దవాఖాన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ నఫీ, దవాఖాన సిబ్బంది రాజేందర్, సతీశ్, విక్టర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

### ● ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్



గాంధీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్14 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసిందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు చేరాయని బీఆర్ఎస్ ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ అన్నారు.. మంగళవారం గాంధీనగర్ డివిజన్ ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం నుంచి ప్రచారంను ప్రారంభించారు. ముఠా గోపాల్, యుజన నాయకుడు ముఠా జయసింహ, నాయకులు, కార్యర్తలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాలల్లో ముషీరాబాద్ నియోజవకర్గాన్ని కోట్లాది రూపాయిల అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించానని మరో సారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలకు కోరుకుంటున్నారని వెల్లడించారు. సీఎం కేసీఆర్ సహకారంతో వేల కోట్ల రూపాయిలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి గల్లీలో వీడీసీసీ రోడ్డు, నూతన మంచినీటి, డ్రైనేజీ పైప్‌లేన్ వేయించడం జరిగిందన్నారు. మురికికూపంగా ఉన్న ముషీరాబాద్‌ను సుందరంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటు సేవలందిస్తున్న తనను ప్రజలు మరో సారి అశీర్వదిస్తారని, నియోజకవర్గంలో మరో సారి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయ్యడం ఖాయం అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యుజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, డివిజన్ ఇన్‌చార్జులు అజయ్‌ముదిరాజ్, బొట్టు శ్రీను, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం. రాకేశ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు ముఠా పద్మా, బీఎన్ శ్రీనివాస్ యాదవ్, ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, గడ్డమీది శ్రీనివాస్, రవిశంకర్ గుప్తా, బత్తుల కిరణ్, సత్యనారాయణ. రపాశం రవి, ఎస్టీ ప్రేమ్, శ్రీధర్‌రెడ్డి, చాణిక్యరెడ్డి, దేవయ్యా, భాస్కర్‌రెడ్డి, భాస్కర్, హన్మంతు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా గాంధీనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

## సంక్షేమ సర్కార్‌ను ఆశీర్వదించండి..



రాంనగర్ డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్, పక్కన ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్

ముషీరాబాద్, నవంబర్ 14: ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచార జోరు పెంచారు. ఇప్పటి వరకు అభ్యర్థి ముఠా గోపాల్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నేతలు మంగళవారం నుంచి డివిజన్‌ల వారీగా ప్రచార కార్యకరమానికి శ్రీకారం చుట్టారు. బీఆర్ఎస్ ఆయా డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో పోలింగ్ బూత్‌ల వారీగా ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మూకుమ్మడిగా బస్తీలు, కాలనీలను చుట్టేస్తూ ప్రతి ఓరను నేరుగా కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నియోజకవర్గంలో గత ఐదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ మునుముందు అభివృద్ధి, సంక్షే మం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరుతున్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో బీఆర్ఎస్ పార్టీ నేత ముఠా జయసింహ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు మరోమారు అశకాశం ఇస్తే బస్తీలు, కాలనీల్లో అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు. బస్తీలు, కాలనీల్లో నిరంతరం కరెంటు, మంచినీరు సరఫరా చేస్తున్నది ఎవరో గమనించి ఓట్లు వేయాలని కోరారు. ప్రజల మధ్య ఉండి నిత్యం ప్రజా హితం కోసం పరితపించే నేతను ఎన్నుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, కె.సురేందర్, రవియాదవ్, నేత శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్, మహ్మద్ ఖదీర్, అనూరాధ, ప్రేమలతారెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**ముషీరాబాద్‌లో...** రాంనగర్ బ్రాహ్మంగారి టెంపుల్, హజార్ గల్లీ, సెయింట్ పాయిస్ స్కూల్ ప్రాంతాల్లో స్థానిక డివిజన్ కమిటీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నేరుగా ఓటర్లను కలిసి అభ్యర్థి ముఠా గోపాల్‌కు ఓటు వేసి గెలపించాల్సిందిగా కోరారు. ఎన్నికల ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ ప్రసాద్, టీ సోమసుందర్, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు, లక్ష్మణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భాస్కర్ నేత, రజినీ, సుకన్య, ప్రేమలతారెడ్డి, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**సమన్వయంతో పని చేయాలి..**

పార్టీ కార్యకర్తలు, నాయకులు పూర్తి సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీని కట్టబెట్టాలని ఆ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం రాంనగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.



అడిక్‌మెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముఠా జయసింహ



బ్రహ్మంగారి టెంపుల్ వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు సోమసుందర్ తదితరులు